మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 4 వేల మందికి కుట్టు శిక్షణ అందించాలని ఆదేశాలు ఇచ్చిందని, దీనిని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఓ. ఆనంద్ ఆకాంక్షించారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ సచివాయంలో శనివారం బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ శిబిరాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో శిక్షణ ఎన్ని రోజులు వస్తారు.. ఎంత సేపు నేర్చుకుంటారు.. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను మీరు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అంతకుముందు ఊరి పొలిమేర నుంచి ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిర్మల, పెన్నా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు వేణుగోపాల్‌రెడ్డి, విజయలక్ష్మి, అమరావతి, ప్రమీలమ్మ, వివిధ పార్టీ నాయకులు బాలరవి, ఎన్. వెంకట్, ఎం. సుధాకర్, దాసరి మురళి, జెట్టి మదన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జడ్పీ చైర్ పర్సన్ కు ఘన సన్మానం

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల మహిళా అధికారుల ఆధ్వర్యంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను ఘనంగా సన్మానించారు. జడ్పీ సీఈవో విద్యారమ, డ్వామా పిడి గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈ డి నిర్మలాదేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రికార్డుస్థాయిలో సిఎం సహాయనిధి చెక్కులు పంపిణి

కావలి, మార్చి 8 ప్రభాతవార్త ప్రతి కుటుంబానికి పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని ఆయన సహాయసహకారాలతో కావలి నియోజకవర్గంలో రికార్డుస్థాయిలో సిఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేయడం జరిగిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో 87 మంది లబ్దిదారులకు 93,61,938 లక్షల రూపాయల చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజలకోసం పరితపించే వ్యక్తి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడన్నారు. ఆయన సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా రాష్ట్రం ముందుకు నడుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే 2,34,71,463 కోట్ల రూపాయల చెక్కులను సిఎం సహాయనిధినుంచి పంపిణి చేయడం జరిగిందన్నారు. మహిళాదినోత్సవంరోజు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనారోగ్యంబారినపడి వివిధ వైద్యశాలల్లో చికిత్సపొందిన వారికి సహాయం అందిస్తూ ఆ కుటుంబాలకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి భరోసా కల్పిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులపంపిణిలో రాష్ట్రంలో కావలి 3వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికోసం రాష్ట్ర అభివృద్ధిప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. గత 8నెలలుగా కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్నానన్నారు. ప్రతి ఒక్కరూ అండగా నిలిచి కావలిని కనకపట్నం చేసేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణం టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శులు పమిడి రవికుమార్‌చౌదరి, మొగిలి కల్లయ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, మాజీమున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కండ్లగుంట మధుబాబునాయుడు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకటరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగ వివక్షత లేని సమాజం కోసం పాటు పడదాం

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు క్రైమ్, మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా లింగ వివక్షత లేని సమ సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ విభాగం తరఫున మహిళా పోలీసు సిబ్బందికి, మహిళలందరికీ హృదయపూర్వక అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్థానికఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు, మహిళా పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి ఎస్పీ అభినందించారు. మహిళా ఉద్యోగి కష్టం వెలకట్టలేనిదని, ఇంట్లోనూ విధి నిర్వహణలోనూ సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. ఇంటికీ ఇల్లాలే వెలుగు అని, ఆమే మొదటి గురువు.. మంచి నడవడిక నేర్పించుటకు వారే పునాది అన్నారు. బహుముఖ పాత్రలు పోషిస్తూ, మహిళలు చేస్తున్న సేవ సదా అభినందనీయయమని, మహిళలు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసు యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లా పోలీస్ శాఖ వారు అందించే పోలీస్ సేవలను జిల్లా మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రత కోసం జిల్లా పోలీసులు 24/7 ఎల్లప్పుడు అందూబాటులో ఉంటున్నామని స్పష్టం చేశారు. ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాక్షించారు. అనంతరం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నండి కెవిఆర్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషను పరిధిలో వ్యాసరచన, డిబేట్, పెయింటింగ్, చిత్రలేఖనం, ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళా చట్టాలు, పోలీసు దైనందిని కార్యక్రమాలలో విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(ఎఆర్) మునిరాజ , టౌన్ డిఎస్పి సింధుప్రియ, డి.యస్.పి. రూరల్ గట్టమనేని శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పి శ్రీనివాసరావు, ఎఆర్ చంద్రమోహన్, ఉమెన్ పిఎస్ సిఐ, సుబ్బారావు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, ఎస్బి సిఐ 1, వెంకటేశ్వరరావు, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరావు, విజేతలైన కళాశాల, పాఠశాల విద్యార్థులు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

వవ్వేరు లో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన జెసి

బుచ్చి మార్చి 8 ప్రభాత వార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని వవ్వేరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలపై ఆయనకు ఫిర్యాదు చేశారు. గోధము, బస్తాలు అందుబాటులో లేవని ట్రాన్స్‌పోర్టు ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పుట్టికి 19720 రూపాయాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులందరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏరకమైన దాన్యమైన కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. తేమశాతంలో రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు తమ దృష్టికి తీసుకొని వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఏఇ సురేంద్రరెడ్డి, వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

నేటినుండి కొండబిట్రగుంట బ్రహ్మోత్సవలు

బిట్రగుంట మార్చి 8 ప్రభాతవార్త: బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం గిరిప్రదక్షణ తో ప్రారంభంకానున్నాయి. ప్రతిఏడాది పాల్గుణమాసం లో అత్యంత వైభవంగా ఈ ఉత్సవాలు వారం రోజులు పాటు వీటిని వైఖనస సంప్రదాయం ప్రకారం నిర్వహించనున్నారు. తొలిరోజు కొండచుట్టూ దేవుని ప్రతిమను పట్టుకొని గోవిందా నామస్మరణతో కోలాటలు, వెంకటేశ్వరుని, అమ్మవార్ల రూపాలతో తిరుగుతారు. రాత్రికి అంకురారోపణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇప్పటికే బ్రహ్మోత్సవాలకు సంబంధించి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సారథ్యంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, దేవాదాయ, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్

కస్తూర్భ కళాక్షేత్రంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు,కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చెర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చెర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. 198687లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ ఛైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

ఓర్పు నేర్పు, సహనం మహిళల సొత్తు : ప్రశాంతిరెడ్డి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అని అన్నారు. తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధ్యైర్యం, ఆత్మ గౌరవంతో ఏక్కదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని ఆమె మహిళలను ఛైతన్యపరిచేలా స్ఫూర్తివంతమైన సందేశాన్నిచ్చారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు ద్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషి చేశారన్నారు. ప్రభుత్వాలన్నీ కూడా మహిళలకు అండగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రతిఒక్కరూ వీటిని అందిపుచ్చుకుని ఉన్నతంగా జీవించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు.

చదువుతోనే సమానత్వం : అబ్దుల్ అజీజ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. తల్లి పాదాల చెంత మోక్షం లభిస్తుందని ఇస్లాం బోధిస్తున్నట్లు మహిళల ఔన్నత్యాన్ని వివరించారు. ఎన్‌టిఆర్ ఒక తండ్రిలా ఆలోచించి ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, రాజకీయంగా మహిళల్లో ఛైతన్యం తీసుకొచ్చేందకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించి జిల్లా పరిషత్, పంచాయతీ, మున్సిపల్ పాలకవర్గాల్లో మహిళలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. నేడు దేశవ్యాప్తంగా బేటీ పడావో...బేటీ బచావో కార్యక్రమం జరుగుతుందని, ఆడబిడ్డలందరూ బాగా చదువుకోవాలని, విద్యతోనే మహిళల అభ్యున్నతి, సమానత్వం సాధ్యమని అజీజ్ అన్నారు. ఆడపిల్లలను చదివించే బాధ్యతను తల్లులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

మహిళలకు రూ.440 కోట్లు మెగా చెక్కులు పంపిణీ మహిళలకు స్వశక్తితో జీవించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్‌డిఎ ద్వారా 814 స్వయంసహాయక గ్రూపులకు 133 కోట్లు, 25470మందికి స్త్రీ నిధి రుణాలు 171.07 కోట్లు, విఒఆర్ఎఫ్ లోన్లు రూ.50లక్షలు, ఎంఎస్ఈ మరియు ఎస్ఎంఈ లోన్లు 35లక్షలు, మెప్మా ద్వారా 184 ఎస్‌హెచ్‌జిలకు 17.08 కోట్లు, రాపిడో బైక్‌లు, జీవనోపాధులకు, రిసోర్స్ పర్సన్స్‌కు, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా పిఎంఈజిపి పదిమందికి రూ.1.02 కోట్లు, చేనేత, జౌళిశాఖ ద్వారా 23మందికి 19.50లక్షల ముద్రారుణాలు, లీడ్‌బ్యాంకు ద్వారా పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 41మందికి 41 లక్షలు, నేషనల్ ఛైలివ్‌స్టాక్ మిషన్ కింద ఏడుగురికి 1.80కోట్లు, కిసాన్ క్రెడిట్‌కార్డు పశుసంవర్ధక, మత్స్యశాఖ రైతులు 456మందికి 3కోట్లు, పిఎం సూర్యఘర్ పథకం ద్వారా 104 మందికి 1.95కోట్లు, 5027మందికి ముద్రారుణాల కింద 67కోట్లు, సుకన్య సమృద్ధియోజన కింద 925మందికి పాస్‌బుక్‌లు, అంధులకు ఆర్థిక అసరాస్యత పుస్తకాలు ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-పార్టీ జిల్లా కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మహిళా నాయకురాళ్లు

- మహిళలను సత్కరించిన పార్టీ నేతలు కాకాణి, ఆనం విజయకుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 8, ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మిసునంద ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు నగరంలోని డైక్‌సరోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం ఆరుణమ్మ, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ, పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం విజయ కుమార్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మహిళా నాయకురాళ్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మహిళలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆ తరువాత కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పలువురు మహిళలను పార్టీ నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల గురించి, వారికి అందించిన సంక్షేమ పథకాల గురించి మాట్లాడుకునే హక్కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. మహిళలకు పదవులు ఇవ్వడం, రిజర్వేషన్లు కల్పించడంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో వ్యవహరించారని చెప్పారు. మహిళాదినోత్సవ వేడుకలకు సంబం ధించిన ర్యాలీని ఆశా, అంగన్‌వాడీ వర్కర్లుతో జరుపుకునే దుస్థితి టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. మహిళలను మోసం చేసిన ఏ ఒక్కరూ మనుగడ సాధించినట్లు చిరిత్రలో లేదన్నారు. మహిళలను మోసం చేసిన చంద్రబాబు తన గోతిని తానే తవ్వుకున్నాడని తెలిపారు. అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పి నేడు ఆడబిడ్డ నిధి అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ఉచిత గ్యాస్ తుస్సుమందని, చంద్రబాబు పేరు చెప్పి బస్సు ఎక్కితే ఎక్కిన చోటే దించేస్తున్నారని చెప్పారు. ఇలా మహిళలను మోసం చేసిన సీఎం చంద్రబాబుకు మహిళాదినోత్సవం నిర్వహించే అర్హత, హక్కు లేదన్నారు. మహిళా దినోత్సవం రోజు కూడా చంద్రబాబు గురించి మాట్లాడుకోవడం మన దౌర్భాగ్యం అంటూ కాకాణి వ్యాఖ్యానించారు. పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని మహిళలు లేకుంటే ప్రపంచమే లేనటువంటి పరిస్థితి అని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పురుషులతో పాటుగా మహిళలకు సమాన హక్కు ఇచ్చి తీరాలన్న ఉద్దేశంతోనే వారికి స్థానిక సంస్థలలో 50శాతం కేటాయించడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళలకు ఎల్లవేళల అండగా ఉంటుందని వారి సంక్షేమం కోసం ఎందాకైనా పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ, పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బాధ్యతకు మారుపేరు మహిళ అని కొనియాడారు. విద్యలో మహిళలలే అధికశాంతం ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా గమనిస్తే రాజకీయాల్లో కూడా మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. తమ పార్టీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మహిళలు భవిష్యత్తులో మరింత ఉన్నతస్థితికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనంఆరుణమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలని, వారి హక్కులను కాపాడాలని ఈ లక్ష్యాన్ని సాధించడానికి మహిళాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మిసునంద మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం వంద రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రస్తుత కటమి

బుచ్చి వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం వెలుగు కార్యాలయంలో ఎపిఎం శ్రీదర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.మొదట పొదుపు మహిళలందరు కేకున్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఎపిఎం విఒఏలను శాలువా కప్పి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. మాట్లాడుతు మన కోవూరు నియోజ కవర్గానికి మొదటి శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కావడం మనకు ఎంతో గర్వకారణమని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని,రాబోయే రోజులలో మహిళలు మరింత పురోగతి సాధిస్తారని ఆయన పేర్కున్నారు. ప్రతి మహిళ పొదుపులో చేరాలని తద్వారా ఆమె కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని అన్నారు. వెలుగు సిసిలు, విఒఎలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల తల్లులకు ఆటట పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. పాఠశాలకరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్,అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూషా,కౌన్సిలర్ ,వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ రాధికారెడ్డి, కౌన్సిలర్ సిహెచ్ శ్రీదేవి, కౌన్సిలర్ వైష్ణవి, పాల్గొన్నారు.గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖ,ఉపాధ్యాయులు గిరిజ,అనిత, విజయలక్ష్మీ, వెంకటలక్ష్మీ, అమీర్, తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కలిగిరి జడ్పీ హైస్కూల్లో ఆపస్ టాలెంటెస్ట్

కలిగిరి, మార్చి 8, ప్రభాతవార్త; కలిగిరిలోని జడ్పీ హైస్కూల్లో శనివారం కలిగిరి హైస్కూల్లో 5వ తరగతి విద్యార్థులకు ప్రతిబాసాధన పరీక్షలు నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కలిగిరి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్షలకు మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు హాజరైనారు.ఈపరీక్షలలో అధిక మార్కులు సాదించిన విద్యార్థులకు నగదు బహుబతులుగా మొదటి బహుమతి రు. 4వేలు, రెండవ బహుమతి.రు3000లు, 3వ బహుమతిరు. 2000 లు నాల్గవ బహుమతి రు. 1000లు అందజేశారు. పరీక్షల్లో పాల్గొన్న అందరి విద్యార్థులకు సర్టిపికేట్లతో పా టు ప్రతిఒక్కరికీ రు. 500లు వంతున అందజేశారు. ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖాదికారి సురేష్ ముఖ్య అతిదిగా పాల్గొనగా ఈకార్యక్రమంలోకలిగిరి జడ్పీ హైస్కూల్ హెచ్‌యం భీమేశ్వరరావు, ఎపి యుయస్ రాష్ట్ర సమీక్షకులు చక్రపాణి,రాష్ట్ర కార్యదర్శి పి. వెంగయ్య,జిల్లా అధ్యక్షులు కె.కె. రాజగోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అనీల్‌కుమార్,మండల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శిలు ఎ,మదు,యువి క్రిష్ణ,జిల్లా కార్యదర్శిలు కె. వెంకట రెడ్డి, డి. రామయ్య, తదితరులు హాజరైనారు.

మహిళా సంఘాలకు త్వరలో 2 ఎకరాలుస్థలం కేటాయింపు

కావలి, మార్చి8 ప్రభాతవార్త : ప్రకృతి ఇచ్చిన వరంమహిళ. ప్రకృతిలో ఏ పోలి కైనా మహి ళతో పోల్చాల్సిందేనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి బృందావనం కళ్యాణమం డపంలో టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరి నాయకత్వంలో మహిళాదినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలనం చేశారు. కేక్‌ను కటచేశారు. టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవిచౌదరికి కేక్‌ను తినిపించారు. మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలకు త్వరలో 2 ఎకరాల స్థలం కేటాయిస్తానన్నారు. మహిళ ఆర్థిక స్వాలంబనకు స్టాల్స్ ఏర్పాటుచేసి ఉత్పత్తుల విక్రయానికి కృషిచేస్తానన్నారు. మీ అందరి సహకారంతో తాను ఎమ్మెల్యే అయ్యానన్నారు. మీ ఓటును వృధాకానివ్వనన్నారు. కావలిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తానన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళాసాధికారతపై తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రతి మహిళను తమ ఇంట్లో ఆడబిడ్డలుగా చూడాలన్నారు. వృత్తిలో నిబద్ధత, ప్రతిభ కనపర్చిన మహిళలను ఎమ్మెల్యే దగుమాటి సత్కరించారు. సభ్యులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించి కొనియాడారు. ఎమ్మెల్యే దగుమాటికి మెప్మా, ఐసిడియస్, తెలుగుదేశంపార్టీ మహిళానేతలు ఘనస్వాగతం పలికారు. ఘనంగా సత్కరించారు. 120 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులింకేజ్ చేయబడిన స్త్రీనిధి కింద 60,65,00000 కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే దగుమాటి అందచేశారు.

వైసిపి కీలకనేత మన్నెమాల మళ్లీ సస్పెన్షన్

వైసిపి వర్గాల్లో తీవ్రచర్చనీయాంశం

కావలి, మార్చి 8 ప్రభాతవార్త : కావలి మాజీ ఎఎంసి ఛైర్మన్, వైసిపి మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి, వైసిపి కీలకనేతగా వ్యవహరిస్తున్న మన్నెమాల సుకుమార్‌రెడ్డిని వైసిపి పార్టీనుండి సస్పెన్షన్ చేస్తూ తాడేపల్లి వైసిపిపార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ వార్త వైసిపి వర్గాల్లో, వివిధ పార్టీల్లో తీవ్ర సంచలనంతోపాటు చర్చనీయాంశమైంది. వైసిపిపాలనలో ఆనాటి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పార్టీ ఉల్లంఘనకు పాల్పడ్డాడని మన్నెమాలను ఆనాడు సస్పెన్షన్ చేయించారు. తిరిగి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో నెల్లూరు ఎంపి అభ్యర్థిగా పోటీచేసిన విజయసాయిరెడ్డి చొరవతో మన్నెమాల సస్పెన్షన్‌ను ఉపసంహరించారు. కందుకూరు నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకులుగా మన్నెమాలను నియమించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేది వైసిపి మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిని సస్పెన్షన్ చేయాలని జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కావలి వైసిపినేతలు కలిసి వినతిపత్రం అందచేశారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై నిందలుమోపారని అందువల్ల మన్నెమాలను పార్టీనుంచి సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి నాయకత్వంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ సన్నెబోయిన ప్రసాద్‌యాదవ్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, వైసిపి జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, అల్లూరుకు చెందిన నీలంసాయి, బీద రమేష్, బోగోలుమండల వైసిపి అధ్యక్షులు వీర రఘుయాదవ్, దగదర్తి మండల అధ్యక్షుడు మహేష్‌నాయుడు, తదితర నేతలు వైసిపి జిల్లాఅధ్యక్షుడు మాజీమంత్రి కాకాణిని కలిసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడంతో ఆనాడుకూడా సంచలనం సృష్టించింది. ఈ నేతలు కలిసి ఫిర్యాదు చేసిన నెల తర్వాత తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంనుంచి మన్నెమాలను పార్టీనుంచి సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయని కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కార్యాలయంనుంచి పత్రికా కార్యాలయాలకు సమాచారం అందచేశారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు



కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త : కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ ప్రైవేట్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారన్నారు. పురుషులకు ధీటుగా ప్రస్తుతం మహిళా శక్తి పురోగమిస్తుందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై మరింత అవగాహన కల్పించాలన్నారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే ప్రధాన ఆయుధమన్నారు. కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం అన్ని విధాల అభివృదినధ పథంలోకి ముందుకు వెళ్తుందన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా వంటి మూలాన 15, 16 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు వాటికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు సోషల్ మీడియాపై పూర్తిస్థాయిలో వారిలో అవగాహణ కల్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల గత 25 సంవత్సరాలుగా పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధిసూనత సామాజిక సేవా కార్యక్రమాలపై కూడా ముందంజలో ఉండడం పట్ల కరస్పాండెంట్ నందకిషోర్, డైరెక్టర్ అనితలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ట్రైనీ డీఎస్పీ శివప్రియను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులందరినీ పూలమొక్కతో డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిల్లాఉత్తమ డిసిసిబీ మేనేజర్‌గా మునిచందన ఎంపిక

నెల్లూరు,మార్చి8 ప్రభాతవార్త-విద్య : రాపూరు జిల్లాకేంద్ర సహకార బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ముని చందన జిల్లా ఉత్తమ మహిళా మేనేజర్ అవార్డుకు ఎంపికైయ్యారు.శనివారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ఆ బ్యాంక్ సిఈఓ శ్రీనివాసరావు చేతులమీదుగా చందన ఈ అవార్డును అందుకున్నారు.సిఈఓ మాట్లాడుతు మహిళా దినోత్సవ వేడుకల్లో బాగంగా విధినిర్వహనలో అంకిత భావంతో పనిచేసిన చందనకు అవార్డున అందించటం సంతోషంగా ఉందన్నారు. అందరూ ఉద్యోగులు ఈమెను ఆదర్శింగా తీసుకున్ని ఉత్తమంగా విధులు నిర్వహించాలని, బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కాగా వెంకటగిరి సహకారబా ్యంకులో స్టాఫ్‌అసిస్టెంట్‌గా చేరిన చందన అంచలంచలుగా ఎదిగి అక్కడే అసిస్టెంట్ మనేజర్ స్థాయికి ఎదిగింది. ప్రసుత్తం రాపూరు డిసిసిబీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తు ంది.

మహిళలపై అరాచకాలు అరికట్టేందుకు నూతన చట్టాలు అవసరం

నెల్లూరు,మార్చి8 ప్రభాతవార్త-విద్య : సమాజంలో మహిళలపై నేటికీ అరాచకాలు సాగుతున్నాయని, వీటిని రూపుమాపేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చి పటిష్టంగాఅమలు చేయ్యాల్సిన అవసరం ఉందని రైతు కూలీసంఘం జిల్లా కార్యదర్శి జి.సునీత పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినత్సోవాన్ని పురస్కరించుకునిశనివారం స్త్రీ ్ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి.కొండమ్మ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక సండేమార్కెట్ మీటింగ్‌హాల్లో సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు స్త్రీలు వారి హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. అనంతరం కొండమ్మ మాట్లాడుతు సామాజంలో స్త్రీ ్ వివిధ రూపాల్లో వివక్షత, అణచివేత,పీడనలను ఎదుర్కొంటుందన్నారు. ఎదైనా సమస్యలను జరిగినప్పుడు పాలకులు చట్టాలు తీసుకువస్తున్నారు తప్ప సమస్యల మూలాలను పట్టించుకోవటంలేదన్నారు. మహిళలు సంఘటితంగా పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సండే మార్కెట్ కమిటీ నాయకులు శరవణన్, అధ్యక్షులు ఎండి.హఫీజుద్దీన్, మహిళా నాయకులు పసుపులేటి విజయ, తదితరులు పాల్గొన్నారు.మహిళల భారీ ర్యాలీ:ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నుండి ట్రంకురోడ్డువరకు మహిళలు భారీ ర్యాలీని నిర ్వహించారు. మహిళలపై జరుగుతున్న ఆరాచకాలను అరికట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగులు వేయాలి

వింజమూరు, మార్చి 8 ,ప్రభాతవార్త : మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగులు ముందుకు వేయాలని గణపం హరితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూ రులోని మాసిలమని వైద్యశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా హాస్పిటల్ వైద్యులు మాజీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కే.మాసిలమని మాట్లాడుతూ మహిళలు జీవితంలో ఏ బాధ్యత స్వీకరించాలన్న వాటిని సమర్థవంతంగా నిర్వహించాలన్న దృఢసంకల్పం ఎంతో అవసరం అన్నారు. విద్య, నైపుణ్యాలపై దృష్టి సారించి ఆడ పిల్లల జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలన్నారు. ఆరోగ్యం ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. తన వైద్య వృత్తిలో అనేక సంఘటనలు నేను కల్లారా చూడడం జరిగిందన్నారు. కొంత మంది బయట స్కానింగ్‌లతో కడుపులో ఉన్న బిడ్డను నిర్ధారించుకొని ఆడ పిల్ల అయితే అబార్షన్ చేయించడం ఎంతో మంది ఉన్నారన్నారు. ఆడ పిల్లలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సృష్టికి మూలం మహిళ అన్నారు. ప్రతి సంవత్సరం తమ వైద్యశాలలో మహిళ దినోత్సవం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ప్రకృతి ఇచ్చిన వరం మహిళ అన్నారు. ప్రకృతిలో ఏ పోలికైన మహిళలతో పోల్చాల్సిందే అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. మహిళలను ముందుకు తీసుకొని వెళ్లడం ఈ రోజు ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. అనంతరం మరో అతిధి శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లింగ వివక్ష లేని సమాజం వైపు అడుగులు వేయాలన్నారు. మహిళలకు సమాన విద్య, ఉద్యోగఅవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు భద్రత ఆరోగ్య సంరక్షణ పెంపొందించడం చూడాలన్నారు. సాధికారిత స్వతంత్ర్య నిర్ణయాలను ప్రోత్సహించే దిశగా మహిళలకు వాతావరణాన్ని కల్పించాలన్నారు. రాజకీయాలు ఉద్యోగం వ్యాపార రంగాలలో ప్రతి మహిళ ముందుకు నడవాలన్నారు. నేటి సమాజంలో ఇప్పటికి మహిళల పట్ల అసమానతలు అణిచివేత కొనసాగుతూనే ఉందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్యా, ఉద్యోగం, వ్యాపారం రాజకీయలో సరైన భాగస్వామి తప్పనిసరి అన్నారు. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుందన్నారు. ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందనిఅన్నారు.అలా అందరూ ఆలోచించని రోజే సమాజంలోఈ మహిళలం దరూ ఆనందంగా ముందుకు వెళ్తున్నారా అన్నారుమహిళా మణులు మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని వైద్యశాలలోని మహిళా సిబ్బందికి బహుమతులు అందజేశారు. హాస్పిటల్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ నిర్మల మాసిలమని, డాక్టర్ ప్రశాంత్, స్నేహ, ప్రీతిక, హాస్పీబా, ప్రేమలీల, శాలిని, మల్లిఖార్జున, కీర్తన, దీనా, తిరుమలేష్, శాంతి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మనోబలాన్ని పెంచుతాయి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త : క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, మానసిక ఒత్తిడిని నుంచి దూరం కావడానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ పడతాయన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలో ఎన్జిఓ హోమ్ లో నిర్వహించిన మహిళా ఉద్యోగుల క్రీడా పోటీల విజేతలకు ఆమె బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమేనని, గెలవాలి అని కృషితో ముందుకు సాగడంలోనే నిజమైన విజయం ఉంటుందన్నారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ద్వారా విజేతలను గౌరవించడమే కాదు మహిళల క్రీడాస్ఫూర్తిని సన్మానించు కుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, జిల్లా ఆరోగ్యశాఖాధికారి వి సుజాత, ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకట శివారెడ్డి,రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగర డీఎస్పీని సత్కరించిన ఒవెల్ ఉపాధ్యాయులు

నెల్లూరు క్రైమ్, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒవెల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్ వేణు సూచనల మేరకు స్థానిక డైకస్ రోడ్డులోని ఓవెల్ 14, ఓవెల్ విన్ లైట్ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఏజీఎంలు నగరంలోని మహిళ ప్రముఖు లను ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా నగర డిఎస్పి సింధు ప్రియను ఆమె కార్యాలయంలో ఓవెల్ ఉపాధ్యాయుల బృందం సత్కరించింది. ఆమెతో పాటు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభా రాణి, ఓవెల్ విద్యాసంస్థల సీఈవో ఆర్ ప్రమీల రాణిలను ఘనంగా సత్కరించారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఓవెల్ విద్యాసంస్థల జీఎం మహదేవయ్యకు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపింది.

వైసిపి నేత పట్టా స్థలములో సిసి రోడ్డు నిర్మాణం

వెంకటాచలం,మార్చి 8,ప్రభాతవార్త: మండలంలోని ఇడిమేపల్లి పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామానకి చెందిన వైయస్సార్సీపీ మద్దతుదారుడైన పశ్చికాల శీనయ్య పట్ట స్థలములో టీడీపీ నాయకులు దౌర్జన్యంగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఎర్పడిన పది రోజులకే శీనయ్య పట్టా స్థలము చుట్టూ ప్రహరి గోడను టీడీపీ నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా దౌర్జన్యంగా జేసీబీ సహాయంతో కూల్చేశారు దీంతో బాధితుడు శీనయ్య జిల్లా కలెక్టర్ కు,పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయం చేయలేదన్నారు.దీంతో ఏకంగా మూడు రోజుల క్రితం ప్రహరి గోడను కూల్చిన ప్రదేశంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు.దౌర్జ్యంగా అనుమతులు లేకుండా సిసి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని బాధితుడు శీనయ్య జిల్లా కలెక్టర్ కు,పోలీసులకు ఫిర్యాదులు చేసిన మరసటి రోజే సిసి నిర్మాణం రోడ్డును పూర్తి చేశారు.నా పాట్టా స్థలంలో దౌర్జన్యంగా టీడీపీ నాయకుల అండతో సిసి రోడ్డు ఏర్పాటు చేయడం పై బాధితుడు హై కోర్టుకు వెళ్లి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.

నారాయణగోమతిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు,మార్చి8 ప్రభాతవార్త-విద్య : నగరంలోని స్థానిక గోమతినగర్‌లోని నారాయన గోమతి సిబిఎస్సీ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను తమ విద్యాసంస్థల్లో జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. మహిళలు వారి వారి బాధ్యతలను ఎంతో ఓర్పుతో నిర్వహిస్తారని, వీరు అన్నీ రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం భారీ కేక్‌ను కటచేసి , బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎజిఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య, ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్, సిబ్బంది స్రవంతి, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

లింగసముద్రం, మార్చి 8 ,ప్రభాతవార్త : లింగసముద్రం మండల సమాఖ్య కార్యాల యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పొదుపు మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి ఏపీఎం కే.సింహాద్రి రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం సింహాద్రిరావు మాట్లాడుతూ పొదుపు వమిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, ప్రతి మహిళ తన కుటుంబంలో ప్రతి ఒక్కరూ విద్యావం తు లుగా అయ్యేందుకు కృషి చేసినప్పుడే ఆర్థిక సుస్థిరత సాధించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి, సీసీలు, మాధవ, నారాయణమ్మ, మాధవరావు, అకౌంటెంట్ అర్చన, వీఓఏలు పాల్గొన్నారు.

ముసాయిపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

ఉదయగిరి, మార్చి 8 ,ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని మాసాపేట గ్రామంలో ఉదయగిరి గండిపాలెం రోడ్డులోని ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం కొంత మంది వ్యక్తులు ఆక్రమించి వాటిని ప్లాట్లుగా వేసి అమ్ముతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గండిరెడ్డిపల్లి చెరువు నుండి మాసాపేట గ్రామానికి మీరు వచ్చే దారిని మార్చి గోడ కడుతుంటే గ్రామ ప్రజలు అడ్డుకున్న కూడా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారు ఆపకుండా గోడ కడుతున్నారని దీనిపై గ్రామ ప్రజలు ఉదయగిరి తహశీల్దార్ వారికి అర్జీ ఇచ్చి తము సమస్యను తహశీల్దార్ వారికి తెలియజేశారు. దీనిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకొని గ్రామ అవసరం ఉంచిన స్థలాన్ని కబ్జాదారుల చెర నుండి విడిపించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా గ్రామ ప్రజలు రోడ్డు మీద నిలబడి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అట్టహాసంగా ఏ పీ ఎన్ జీ జీ ఓస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని 3 వ రోజు ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసో సియేషన్ నెల్లూరు జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్ ఉదయగిరి చిన్న మ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం ఏ పి ఎన్‌జిజి ఓ భవనం నందు ఘనంగా నిర్వహించడంజరిగింది ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొనడం జరిగిం ది.మహిళా దినో త్సవం వేడుకలకు వచ్చిన మహిళా ఉద్యోగులును ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు సంవత్సరం అంత అటు వారి విధి నిర్వహణలో కుటుంబంలో ఎన్నో ఒత్తిడులకు లోనై మానసికంగా శారీర

ఖర్చు కాలయాపనలేని అంతిమతీర్పు లోక్‌అదాలత్‌లోనే సాధ్యం

సీనియర్ సివిల్‌జడ్జి ఎం.శోభ

కావలి, మార్చి8 ప్రభాతవార్త : కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు, కాలయా పనలేని అంతిమతీర్పును లోక్ అదాలత్ లోనే సాధ్యమవుతుందని కావలి సీనియర్ సివిల ్జడ్జి ఎం.శోభ తెలిపారు. కావలిసబ్‌కోర్టు ఆవరణంలో శనివారం జాతీయలోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని న్యాయమూర్తి ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇరుపార్టీలవారు సమన్యాయం లోక్‌అదాలత్‌లో పొందవచ్చునన్నారు. నేటితరం మహిళలు అన్నిరంగాల్లో ముందుంటున్నారని, అలాగే చట్టాలపట్ల అవగాహన పెంచుకోవాలని, గౌరవంగా జీవితం గడపాలని మహిళాదినోత్సవం సందర్భంగా మహిళలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. మహిళాదినోత్సవం సందర్భంగా మహిళాన్యాయవాదులు న్యాయమూర్తి శోభను ఘనంగా సత్కరించారు. మహిళా న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

-జాతీయ లోక్‌అదాలత్‌లో 4220 కేసులు పరిష్కారం... ఈ జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి ఎం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఈ.సుధాకర్‌లు 4220 కేసులను పరిష్కరించారు. 10 సివిల్ కేసులు 4210 క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు మొత్తం కలిపి 4220 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అలాగే, దాదాపు 53,19,701 నగదును పరిష్కరించినట్లు న్యాయమూర్తులు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ కేసులు, బ్యాంకు కేసులు, పిఎల్‌సి ద్వారా దాదాపు 33,45,659 లక్షల రూపాయలు రికవరి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిపి మృదుల, కావలి న్యాయవాదసంఘం అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, ఉపాధ్యక్షుడు సునీల్‌బాబు, బెంచ్ మెంబర్లుగా ఎస్ఎక్స్ కెనడి, యిస్కా సాయిప్రసాద్‌లువ్యవహరించారు.లోక్‌అదాలత్‌లో న్యాయవాదులు ఎ.ప్రసాద్‌రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రావు, శ్రీదేవి, జయలక్ష్మి, కోమలి,మంజూష,జ్యోతి,రవీనా,కలీంరోజ్‌దార్,ప్రసన్నకుమార్,రాఘవ రావు, జూనియర్ న్యాయవాదులు, మహిళాన్యాయవాదులు, లోక్‌అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, కక్షిదారులు పాల్గొన్నారు.

మహిళలు శక్తికి ప్రతిరూపాలు ఎమ్మెల్యే

కావలి మార్చి8 ప్రభాతవార్త :మహిళలు శక్తికి ప్రతిరూపాలని, ఎక్కడ మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం లభిస్తుందో ఆ సమాజం అన్నిరంగాల్లో విరాజిల్లుతుందని కావలి శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ భవనంలో శనివారం స్వచ్ఛత సారధులకు సత్కారకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పురుషులు ఏకకాలంలో ఒకపనిమాత్రమే చేయగలరని, అదే మహిళలు అయితే ఒకే సమయంలో ఐదు పనులు చేసే ఓర్పు, నేర్పు, సహనం, నైపుణ్యం కలిగి ఉంటారని కొనియాడారు. స్త్రీకి తగిన గౌరవం ఉన్నపుడే సుబిక్షత లభిస్తుందన్నారు. మహిళాదినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ బాధ్యులు, మహిళా పారిశుధ్య కార్మికులను గుర్తించి సత్కరించడం, దుస్తులు పంపిణి చేయడం ఎంతైనా సముచితమన్నారు. సంపన్నులు, విద్యావంతులు, వీధులను అపరిశుభ్రంచేస్తుంటే పారిశుధ్యకార్మికులు పరిశుభ్రంచేసి అంటురోగాలబారిన పడకుండా అందరిని కాపాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రెడ్‌క్రాస్ ఉద్యమస్థాపకుడు హెన్రీడునాంట్, అమెరికన్ రెడ్‌క్రాస్ వ్యవస్థాపకురాలు, మహిళాహక్కులనేత క్లారాబార్టన్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కావలి రెడ్‌క్రాస్ నూతనకమిటి సభ్యులను సభకు పరిచయంచేశారు. 200 మంది మహిళా పారిశుధ్యకార్మికులకు దుస్తులు పంపిణి చేశారు. కావలి ఆర్డీఓ రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.వంశీకృష్ణ, రెడ్‌క్రాస్ బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య, బచ్చు వీరాస్వామి, డాకారపు రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి, ఆరికట్ల మధుసూధన్‌రావు, డాక్టర్ పి.శ్రీధర్, ఎం.పార్వతిశంకర్, యిలింద్రశ్రీవాణి, గొట్టిపాటి మనోరమ, మద్దుల నరసింహారావు, ఎ.రమేష్‌రెడ్డి, జనిగర్ల మనోహర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, బి.లక్ష్మానంద, ఎన్.ప్రణీత్, బెజవాడ ప్రసన్నకుమార్, ఎస్‌కె.నయీమ్, పి.కొండలరావు, టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్‌బాబు, న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబునాయుడు, జ్యోతి బాబురావు, కిరణ్, దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళలకు సాధికారత ఆర్డీఓ వంశీకృష్ణ

కావలి, మార్చి8 ప్రభాతవార్త : విద్యతోనే మహిళలకు సాధికారత లభిస్తుందని కావలి ఆర్డీఓ ఎం.వంశీకృష్ణ తెలిపారు. శనివారం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని సాంఘీకసంక్షేమ వసతిగృహాల సముదాయంలో రెడ్‌క్రాస్, టీమ్‌సేవియర్స్ ఆధ్వర్య ంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతో పేదరికాన్ని, బిడియాన్ని జయించవచ్చునన్నారు. సాంఘీక, సంక్షేమ వసతిగృహ విద్యార్థినులకు తాను ఆర్డీఓగా, రెడ్‌క్రాస్ అధ్యక్షులుగా అండగా ఉంటానన్నారు. ఏ సమస్యవచ్చినా రెడ్‌క్రాస్ భవనంలో సంప్రదించాలని విద్యార్థినులకు ఆర్డీఓ తెలిపారు. 139 మంది విద్యార్థినులకు ఆర్డీఓ చేతులమీదుగా దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారిణిలు ప్రసన్న విజయలక్ష్మి, సునీత, మంజులను ఆర్డీఓ సత్కరించారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, సభ్యులు యిలింద్ర శ్రీవాణి, ఎం.పార్వతి శంకర్, ఎస్‌కె.నయీమ్, టీమ్‌సేవియర్స్ సభ్యులు ప్రణీత్, సౌందర్యదీపిక, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు మహిళా ఉద్యోగినులను సత్కరించిన రూరల్ సిఐ

కావలి, మార్చి8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి రూరల్‌పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసు మహిళా ఉద్యోగినులను శనివారం కావలిరూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు,ఎస్ఐలుబాలకృష్ణ, తిరుమల రెడ్డి,బాజీబాబులు దుశ్శాలువాలతోఘనంగా సత్కరించి పూలమొక్కలను అందచేశారు.వారిసేవలను కొనియాడారు. రూరల్ పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సమాజంలో ఆటుపోట్లు ఎదుర్కొంటున్న మహిళలు

తోటపల్లి గూడూరు, మార్చి 8 ,ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఘనంగా జరుపుతున్నప్పటికి నేటికి సమాజంలో మహిళలు అసమానతలు ఎదుర్కొంటున్నారు. స్త్రీని దేవతగా భావించడంతో పాటు కుటుంబ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళ పైకి గంభీరంగా ఉన్నప్పటికి లోలోపల ఎంతో మానసిక వేదన అనుభవించడం సర్వసాధారణంగా మారింది. విద్యార్థి దశ నుంచి ఉద్యోగ నిర్వహణలో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ముందుకు పోవడం గమనార్హం. ప్రేమించి వివాహం చేసుకున్నప్పటికి కుటుంబీకుల మధ్య అసమానతలు కుల తారతమ్యాలు చోటు చేసుకుని ఆత్మహత్యలకు ఇతర సంఘటనలకు కారణంగా మారుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికి మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళా సంఘాలు ఇతర స్వచ్ఛంద సంస్థలు మహిళా అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలు కొంత మేర ఉపయోగపడటం విశేషం. జన్మను పంచే మాతృమూర్తిగా ప్రేమను పంచే ఇల్లాలిగా కష్టాలలో తోడు నీడై నిలిచే మహిళకు పురాణ కాలం నుంచి నేటి వరకు కష్టాలకు తలవంచుతూనే ఉన్నారు. వరకట్న దురాచారాలు గృహహింస బాల్య వివాహాలు కారణంగా ఎంతో మంది మహిళలు ఇబ్బందులు పడుతుండటం సర్వసాధారణంగా భావించవచ్చు. కొంత వరకు విద్యావంతులైన మహిళలు రాజకీయ ఉద్యోగ క్రీడా రంగాలలో రాణిస్తూ పురుషులతో సమానంగా దూసుకుపోవడం గమనార్హం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నప్పటికి సమాజంలో మహిళలు పూర్తి స్వాతంత్రం పొందకపోవడం జగమెరిగిన సత్యం.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు సిటీ, మార్చి 8, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలోని పదవ వార్డులో బండారు ఈశ్వరమ్మ బీసీ భవన్ ప్రాంగణంలో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పోలీసు, వైద్యం,సోషల్ వర్కర్, పొదుపు, సామాజికపరంగా పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలుకు సన్మానించడంజరిగింది.సన్మాన గ్రహీతలు,మహమ్మద్ ఉన్నిసా,ఎన్ దేవసేన,ఎం మోహన,ఏం లీలావతి, పీ లక్ష్మీలను శాలువాతో సన్మానించి, సావిత్రిబాయి దంపతుల మ మోంటోలను వారికి అందించి ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ మహిళల పాత్ర, మహిళల గొప్పదనాన్ని కొనియాడారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విట్టపు లలితా రామ్, జిల్లా కార్యవర్గ అధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్, జిల్లా కార్యదర్శి పిట్టు కృష్ణయ్య,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున మహిళలు విచ్చేసి జయప్రదం చేసారు.

జేకే రెడ్డికి.. ప్రసన్న పరామర్శ

కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త : సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జేకే రెడ్డిని శనివారం వారి నివాసంలో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈసవందర్భంగా వారు ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలపై ముచ్చటించుకున్నారు. జొన్న వాడ దేవస్థానం చైర్మన్ ఎం. శ్రీనివాసులురెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ జి. విజయకుమార్, నేతలు నరేంద్రరెడ్డి, షబ్బీర్, తదితరులు ఉన్నారు.

మాజీ సియం దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

నెల్లూరు రూరల్, మార్చి 8, ప్రభాతవార్త : నెల్లూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఈ నెల 5 వ తేదీ జనసేన నేతలు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారని సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ మెమొరాండం అందజేశారు. ఈ విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. తీవ్రంగా ఖండిస్తుందని ఈ ఘటన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం పై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈనెల 5వ తేదీ జనసేన నేతలు నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ లో మాజీ సియం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసిస్తూ.. ఈరోజు పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. సోషల్ మీడియాలో చిన్న చిన్న పోస్టులు పెట్టిన కారణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మాజీ సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తూ తూతూ మంత్రంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేసి ఫిర్యాదు చేశామని తెలిపారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని తెలుగుదేశం పార్టీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టి 21 సీట్లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు వారి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..కార్యకర్త జగన్మోహన్ రెడ్డి ని గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు. కూటమి నేతలు ఇలాంటి చర్యలు కొనసాగిస్తే వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డి , వైసిపి ఆర్యవైశ్య విభాగం నాయకులు చీరల కిషన్ ,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ స్టేషనరీ కిడ్స్ ఉచిత పంపిణీ

విడవలూరు, మార్చి 8, ప్రభాతవార్త: మండలంలోని వావిళ్ళ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు స్థానిక ఎస్సై పి నరేష్ ఆధ్వర్యంలో పరీక్ష యాడ్స్ స్టేషనరీ కిడ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై కు జనసేన మండల అధ్యక్షులు సాలు వాళ్లతో ఘనంగా సన్మానిం చాం ్. అంతకు ముందు బాల బాలికలకు తగు జాగ్రత్త లు తెలియజేసి కిడ్స్ అందజేసి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఎదిగేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు : డియస్పీ

ఆత్మకూరు,మార్చి8,ప్రభాతవార్త: పట్టణంలోని పోలీస్ డివిజన్ కార్యాలయంలో డియస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పట్టణ ఆర్టీసి డిపో మేనేజర్ కరిమున్నీసా, పట్టణ వైద్యురాలు అస్మ, ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్స్‌పాల్ కామేశ్వరి ,ఆత్మకూరు సిఐ గంగాధర్ , సంగం సిఐ వేమారెడ్డి లుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా డియస్పీ భారీ కేక్‌ను తెప్పించి మహిళలతో కట్‌చేయించి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రనతి కార్యక్రమంలో మహిళా ప్రాముఖ్యత ఎంతో ప్రాధాన్యతను సంధరించుకుందని, మహిళలు ఎదిగేందుకు ఎన్నో ప్రోత్సాహకాలున్నాయని వాటిని ఉపయోగించుకొని ఎదగాలన్నారు. అనంతరం మహిళా పోలీసులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు "సమాజంలో మహిళల పాత్ర " అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ఐలు జిలాని, సాయిప్రసాద్, పోలీస్‌స్టేషన్, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

బిట్రగుంట మార్చి 8 ప్రభాతవార్త: గ్రామాల్లో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు.బోగోలు మండలం కొండ బిట్రగుంట లో ఆర్డీఎస్ స్కీం కింద కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారం ను ఆయనపూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యుత్తు సరఫరాలో అవాంతరాలు ఏర్పడేవని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అంతరాయం లేకుండా 24 గంటల పాటు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటిసారి గా మండలంలో ఈ ట్రాన్స్ఫార్ అని ప్రారంభించడం శుభ పరిణామంగా ఆయన వెల్లడించారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మరో మారు ఎమ్మెల్యే పరిశీలించారు ఆయన వెంట ట్రాన్స్కో ఎస్ఈ విజయానంద్,కావలి ట్రాన్స్కో డి ఇ బెనర్జీ,ఏడిఈ రవి కుమార్,కన్స్ట్రక్షన్ ఏడి కృష్ణారెడ్డి, మండల ఎఈ జడ రాయిఆలయ ఈవో రాధాకృష్ణ,పలువురు నేతలు అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి తాసిల్దార్ బి మురళి

చేజర్ల మార్చి 8 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని తాసిల్దార్ బి మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేజర్ల లోని వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వెలుగు ఎపిఎం సృజన ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పొదుపు సంఘాల మహిళలు కు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు మెమెంటోలు అందజేశారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలన్నారు మహిళలు లేని ఇంటిని ఊహించడం చాలా కష్టమని తెలియజేశారు విద్యారంగంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. కుటుంబంతోపాటు వ్యాపారం ఉద్యోగంలో మహిళలు రాణిస్తున్నారు. మహిళా సాధికారతతో అనేక రంగాలలో మహిళలు ముందు వరుసలో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలలిత మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్షీ ్మనరసారెడ్డి ఉడత హజరత్ య్యా బిజెపి నాయకులు బత్తల కృష్ణయ్య కుంకు బాలయ్య నాయుడు వెంకట్రామానాయుడు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

గిరిజనులకు స్మశాన స్థలం కేటాయించాలి

కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని రామచంద్రాపురం గిరిజన కాలనీలో స్థానికులకు స్మశాన స్థలం లేక రోడునడ పక్కనే పూడ్చుకుంటున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరం శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా కమిటీ నాయకులు బుజ్జయ్యతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన స్థలం విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ మా గోడు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశాన స్థలానికి భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, మోహన్, హరి, రమణయ్య, తదితరులు ఉన్నారు.

తాళ్ళ వైష్ణవికి ఘన సన్మానం

బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొనరి అభ్యుదయ దేవాంగ సంఘం తరపున 17 వవార్డు కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవిని శాలువాకప్పి పూలమాల వేసి ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భవిష్యత్తులో వైష్ణవి మరిన్ని ఉన్నత శిఖరాలు అధి రోహించాలని వారు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు సురేష్, దేవాంగ మహిళలు పముజుల, శైలజా, బైనా బాగయ్య, భానుగిరి కమలమ్మ, దోనిపర్తి దివ్య, బైనా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి క్షీరాభిషేకం

మనుబోలు 8 ప్రభాతవార్త : మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి దేవస్థానం వద్ద ఈరోజు శనివారం సందర్భంగా స్వామికి క్షీ రాభిషేకం నిర్వహించడం జరిగినది వందలాది భక్తులు శ్రీ వెంకయ్య స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఉభయకర్తలు గందల్ల కృష్ణయ్య అన్నపూర్ణమ్మ గార్లు వ్యవహరించారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మనుబోలు 8 ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనుబోలులోని సచివాలయం 1 వద్ద మహిళా ప్రభుత్వ అధికారాలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమాన్ని మనుబోలు సర్పంచ్ కంచి పద్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనుబోలు జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ మనుబోలు మండల ఎంపీడీవో జలజాక్షి పాల్గొన్నారు ఎంపీడీవో మాట్లాడుతూ ఉమెన్ ఫ్రెండ్లీ స్కీం కింద మన నెల్లూరు జిల్లాకు సంబంధించి మునుబోలు పంచాయతీ సెలెక్ట్ అయిందని అంతేకాకుండా పొదుపు సంఘాల మహిళల ద్వారా మనుబోలు మండలంలో 29 కోట్ల టర్నోవర్ జరుగుతుందని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించి చూపిస్తారని మహిళా సాధికారత గురించి ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మనుబోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి ఎస్ఐ శివ రాకేష్ పి ఎస్ ఎస్ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య పచ్చిపాల రామిరెడ్డి సాని వెంకట రమణయ్య శివుడి రాజా గౌడ్ రాయపాటి కిరణ్ కుమార్ కలికి సుధీర్ రెడ్డి చల్ల గిరి ప్రసాద్ తదితర మండల నాయకులు పొదుపు సంఘాల మహిళలు అంగన్వాడి సిబ్బంది మహిళా పోలీసులు తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

నిర్మాణంలో వున్న ఇంటి గోడలు దౌర్యన్యంగా తోలగింపు

రాపూరు, మార్చి 8 ప్రభాతవార్త మండలంలోని సిద్దవరం గ్రామంలో తమకు చెందిన స్థలంలో నిర్మాణంలో వున్న ఇంటి గోడలను శనివారం తమ మామ బాస్కర రెడ్డి,రమణమ్మ,శివరాజు అను వ్యక్తులు దౌర్జన్యంగా నిర్మాణంలో వున్న ఇంటి గోడలను జెసిబి సహాయంతో తోలగించారని గ్రామానికి చెందిన దళవాయి గాయత్రీ తెలిపారు. ఈ ఇంటికి సంబందించి స్థలం వివాదంలో వుండటంతో 20 రోజుల క్రింతం పోలీసులను ఆశ్రయించడం జరిగిందన్నారు. వీరితో పాటు తహశిల్దార్ కు వినతి పత్రం సమర్పించగా ఆయన 10వ తేది సోమవారం దీనిపై విచారణ నిర్వహిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ లోపే పైన పేర్కొన్న సదరు వ్యక్తులు సుమారు 3లక్షలతో నిర్మించి ఇంటి నిర్మాణాలను తోలగించారన్నారు. గతంలో ఈ ఇంటికి హౌసింగ్ శాఖ ఇళ్ళు మంజూరు చేసి కోంత మొత్తం బిల్లులు కూడా చెల్లించిందన్నారు. దీనిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని రాపూరు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు భాదిత మహిళ తెలిపారు.

వైసిపి హాయాంలోనే మహిళలకు పెద్ద పీట

బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వైసిపి నగర మహిళా అధ్యక్షురాలు షేక్ షకిలా బేగం నేతృత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. మహిళా కౌన్సిలర్ కంఠా అనంతమ్మ, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, బుచ్చి టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షురాలు బట్టా ప్రవళ్ళిక, కాగులుపాడు ఎంపిటిసి జ్యోతి వెంకటరమణి,గుంటూరు కామేశ్వరమ్మ తదితరులు పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా షేక్ షకిలా బేగం మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మహిళలకు పెద్ద పీట వేశారని అన్నారు. కోవూరు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైసిపి అధికారప్రతినిది నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో అన

మెప్మా ఆర్పీలకు అవార్డులు అందించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని మెప్మాలో ఉత్తమ పనితీరు కనబరచిన ఆర్పీలుషబ్నం, నయోమిల కు అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా అవార్డులకు ఎంపి కైయ్యారు. నెల్లూరు కస్తూరిబా కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, కోవూరు శాస నసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మెప్మా ద్వారా ఇంకా మెరుగైన సేవలు అం దించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. దీంతో వారికి నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ కౌన్సిలర్లు, సహ ఉద్యోగులు మెప్మాలోని పొదుపు సంఘాల మహిళలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఎండి ఫరూక్, జిల్లా ఎస్‌పి కృష్ణా కాంత్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, మెప్మాపిడి రాదమ్మ, బుచ్చినగర పంచాయితీ మెప్మా సిఎంఎం అంకయ్య, సిఓ నర్మదా తదిత రులున్నారు.

పుట్టా దంపతులకు ఘన సన్మానం

బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త అంతర్జాతీ య మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో 13 వవార్డు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మను,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యం నాయుడు దంపతు లను విఆర్ అపార్ట్‌మెంట్ ప్రజలు,వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పుట్టా లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతు కోవూరు నియోజకవర్గానికి తొలిమహిళా శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి తొలి మహిళా చైర్‌పర్సన్‌గా మోర్ల సుప్రజాను,13 వవార్డు కౌన్సిలర్‌గా వుండడం మహిళలు ఎంతో గర్వించదగ్గ రోజు మమ్మల్ని ఆదరిస్తున్న ప్రజలందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. స్త్రీ అంటే సాక్షాత్తు శక్తి స్వరూపిణి, త్యాగానికి మారుపేరు స్త్రీ అని ఆమె కొనియాడారు. ప్రతి తల్లిదండ్రులు ఆడపిల్లల్ని బాగా చదివించివారిని ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్లాలనివారు కోరారు. అపార్ట్‌మెంట్ మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా అపోలో 10వ వార్షికోత్సవం

నెల్లూరు, మార్చి 8 ,ప్రభాతవార్త-వైద్యం నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ ఆసుపత్రి 10వ వార్షికోత్సవ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాకథాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వాకథాన్‌లో అపోలో హాస్పిటల్ డైరక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ బాల రాజు ఆధ్వర్యంలో 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చికిత్స కంటే నివారణ మేలు అనే నినాదంతో నగరంలో వాకథాన్ వీఆర్సీ నుండి తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అపోలో హాస్పిటల్స్ సీఈఓ నవీన్ జెండా ఊపి ప్రారంభించారు. వీఆర్సీ నుండి ప్రారంభమైన ఈ వాకథాన్ రామలింగాపురం మీదుగా చిల్డ్రన్స్ పార్కు వరకు సాగింది. ఈ వాకథాన్‌లో అపోలో హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ నవీన్ మాట్లాడుతూ ఈ పదేళ్ల ప్రస్థానంలో వైద్యపరంగా ఎన్నో విజయాలను సాధించామని, వేల మంది రోగులు తిరిగి ఆరోగ్యవంతులుగా మారి నూతన జీవితాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని, నూతన వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మెట్రో సిటీల్లోని కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా నెల్లూరులో అపోలో హాస్పిటల్‌ను తీర్చిదిద్దామని, వైద్య సేవలను కూడా అందుబాటులో ఉంచామని నవీన్ తెలియజేశారు. హాస్పిటల్‌ను 2015 మార్చి 8వ తేదీన ప్రారంభించారని తెలిపారు. అప్పటికి అపోలో సంస్థలో అది 50వ హాస్పిటల్. ఈ హాస్పిటల్లో నిరంతరం 850 మంది సిబ్బంది పని చేస్తున్నారని పేర్కొన్నాడు. న్యూ ఇండియా అస్యూరెన్స్ ఇన్సూ రెన్స్ సంస్థ యొక్క 7వ వార్షిక సదస్సులో ఆంధ్రప్రదేశ్‌లోనే ఉత్తమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును పొందింది. గ్రూప్ బి విభాగంలో వ్యవస్థాపక దినోత్సవ సదస్సులో అపోలో హాస్పిటల్ క్లినికల్ ఎక్సెలెన్స్ అవార్డును దక్కించుకుంది. రోగి యొక్క ఆరోగ్య సంరక్షణ, భద్రత విషయంలో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్(ఎంఎబీహెచ్) గుర్తింపును కూడా అపోలో హాస్పిటల్ సొంతం చేసుకుందన్నారు. భారత ప్రభుత్వంలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగే డిప్లొమేట్ నేషనల్ బోర్డు(డీఎన్‌బీ) గుర్తింపును కూడా పొందిందని, కొవిడ్ సమయంలో విశేషమైన వైద్య సేవలు అందించినందుకుగాను నెల్లూరు జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 2022 అవార్డును కూడా అపోలో హాస్పిటల్ పొందిందని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే గ్రీన్ అండ్ ఎన్విరాన్ మెంటల్ ఫ్రెండ్లీ హాస్పిటల్ 2018 అవార్డును కూడా అందుకుందని వెల్లడించారు. రోబోటిక్ టోటల్‌నీ రిప్లేస్ మెంట్ సర్జరీలు, ట్రాన్స్ ప్లాంట్స్, సిఆర్‌టీ-డి, అనూరిజం, క్లిప్పింగ్‌లు, మెకానికల్ థ్రోంబెక్టమీ మొదలైన అన్నిహై- ఎండ్ వైద్య సదుపాయలు నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో ఉన్నాయి. బెస్ట్ ఎమర్జెన్సీ సర్వీసులతో పాటు క్రిటికల్ కేర్ కూడా అందుబాటులో ఉంది. నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో ఓపీ విధానం పూర్తిగా డిజిటల్ రూపంలో కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

పార్కుల ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన వీబీఆర్

నెల్లూరు, మార్చి 8 ,ప్రభాత వార్త-వైద్యం నగర నియో జక వర్గ పరిధిలోని ఉన్న పార్కు లను ఆధునీకరించేందుకు తెలు గుదేశం పార్టీ నాయకుడు నా రాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభా స్క ర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నగరంలోని 13వ డివిజన్ యనమల వారి దిన్నె, మిట్టపాలెం, బలిజపాలెం పార్కులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి సందర్శించారు. డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ కాయల తిరుపతి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వీబీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూ చనల మేరకు నెల్లూరు నగరంలోని 13వ డివిజన్లో పార్కుల ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. యనమల వారిదిన్నె,బలిజ పాలెం,మిట్టపాలెం ప్రాంతాల్లో పార్కులు ఉన్నప్పటికి గతఐదేళ్లలో వాటి నిర్వహణ సరిగా లేకపో వడంతో నిరూపయోగంగా మారాయన్నారు.ఈ నెలాఖరులోగా పార్కుల్లో పూర్తి స్థాయి ఆట వస్తువులు, వ్యాయామ పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తామని వేమిరెడ్డితెలిపారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆడపడుచులతో రాక్షస పాలన అంతం

నెల్లూరు, మార్చి 8 ,ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఆడపడుచులు పడ్డ కష్టం, వారి పోరాటాలతోనే రాక్షస పాలన అంతమై టీడీపీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. శనివారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ కొవ్వూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం పలు మహిళా కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఆడవారికి రాజకీయాల్లో ఏం పని అని ఆంక్షలు పెట్టినా మాతో కలిసి మా ఆడపడుచులు పోరాటాలు చేశారని కొనియాడారు. పదవులు ముఖ్యం కాదని, పదవులు ఈ ఓజు ఉంటాయి రేపు ఉండవని పేర్కొన్నారు. మా ఆడపడుచులు ఎంతో కృషి చేసి రాక్షస పాలనను తొలగించి మంచి పాలనను తీసుకువచ్చారని కితాబిచ్చారు. కష్టపడిన ఆడపడుచులకు ఫలాలు దక్కకపోవచ్చని, ఇంకా న్యాయం జరగపోవచ్చని, కానీ మీరు పడిన కష్టం వల్ల ఐదు కోట్ల ప్రజలకు ఫలితం దక్కిందని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం పని చేశారని, ఇంకా పదవులు ఎవరికి రాలేదని ఎవరు చిన్న మనసు చేసుకోవద్దని నచ్చచెప్పారు. అదే స్ఫూర్తిని అందరూ కొనసాగించాలని, కొద్దిగా ఓపిక పడితే అధికారాలు, పదవులు అందరికి దక్కుతాయని అన్నారు. కష్టపడిన వారిని ఎవరిని కూటమి ప్రభుత్వం మర్చిపోదని అందరికి సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా కల్పించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు, మార్చి 8 ,ప్రభాతవార్త-వైద్యం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి.సుజాత విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నారాయణ మెడికల్ కళాశాల అండ్ హాస్పిటల్‌లోని వైద్యులు, వైద్య విద్యార్థులు నర్సింగ్, ఇతర మహిళా సిబ్బందితో కలిసి ఈసంవత్సరం ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వారం రోజులుగా మహిళలకు వ్యక్తిత్వ వికాస, క్రీడలు నిర్వహించిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. బేటీ బచావో, బేటీ పడావో మాదిరిగా ప్రతి ఆడ పిల్లను బ్రతికిచ్చి ఎదగనివ్వాలని, ఈ రోజు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఉన్నారన్నారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సమాజం లేదా కుటుంబం అభివృద్ధి చెందాలంటే తల్లిగా, భార్యగా, చెల్లిగా కూతురుగా మహిళలు కీలక పాత్ర పోషిస్తాని, అటువంటి వారి కోసం ఒక రోజును కేటాయించి మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే నారాయణ విద్యా సంస్థలలో 60 శాతం మంది మహిళా ఉద్యోగులే ఉన్నారని, ఇది గర్వించదగ్గ విషయమని తెలిపారు. గత వారం రోజులుగా మహిళా సిబ్బందిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేందుకు, మానసికోల్లాసానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఇందిర, నారాయణ, వైద్య విద్యా సంస్థల కోఆర్డినేటర్ డాక్టర్ బిజు రవీంద్రన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, ఏవో సందేష్, రైకర్ ఇతరవిభాగాల వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

నెల్లూరు, మార్చి 8 ,ప్రభాతవార్త-వైద్యం మహిళల స్వయం ఉపాధి కల్పనకై ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు, ఆస్తిలో సమాన హక్కులు, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో తెలుగు మహిళలు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిదిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతిమహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే ఏకైక లక్ష్యంతో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలను రాజకీయంగా ప్రోత్సహించాలనే తెలుగుదేశం పార్టీ విధానంలో భాగంగా చంద్రబాబునాయుడు చొరవతోనే తాను ఎమ్మెల్యే అయ్యానన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆశయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్లో శిక్షణ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసేందుకు ప్రభుత్వం రూ.255 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి విజయమ్మ, టీడీపీ మహిళా విభాగ నాయకురాళ్లు భూదేవి, కప్పెర పార్వతి, వనజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, నేతలు

కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త : కోవూరులోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహిచనున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల కార్యక్రమానికి సంబంధించిన శనివారం ఆ ప్రాంగణంలో ఏర్పాట్లను కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో చేపట్టారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో ఉన్న మూడు ప్రధాన పోలీస్‌స్టేషన్లకు మూడు కొత్త వాహనాలను అందజేస్తున్నారు. దీనికి సంబంధించి ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పి. మధుసూదన్‌రావు, ఆవుల వాసు, బీద భాస్కర్‌రావు, తదితరులు ఉన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు

కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేసే రైతులు ఈ సీజన్‌లో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు సేవా కేంద్రాలను వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులతో మాట్లాడగా.. రెండు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, అందులో ఒకటి రైతులకు అందించే గోతాలు సరిపోవడంలేదని, బ్యాంక్ గారెంటీ కూడా కొన్ని మిల్లులకు పూర్తయిందని, ఈ రెండింటిని సకాలంలో సరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం తేమశాతం కూడా రైతులు దృష్టి పెట్టాలన్నారు. రైస్ మిల్లుకు ధాన్యం తోలిన 48 గంటల్లోగా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఈ ధాన్యం విషయంలో షెడ్యూలింగ్ అనేది ప్రధానమని, దీనిపై వ్యవసాయ శాఖ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి గ్రామంలో వారి వారి పరిధిలో ఉన్న రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి కోతకు వచ్చే రెండు రోజులకు ముందే షెడ్యూలింగ్ ఏర్పాటు చేసుకుని వారికి సకాలంలో గోతాలు అందించేలా సొసైటీ చొరవ తీసుకోవాలన్నారు. బ్యాంక్ గ్యారెంటీ పూర్తయిన మిల్లర్లు వెంటనే తిరిగి బ్యాంక్ గ్యారెంటీ చెల్లించేలా జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు ఇచ్చారు. బ్యాంక్ గ్యారెంటీ విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా కోవూరు ప్రాంతంలో వెంటనే పంటకోత ప్రయోగాలు ఏర్పాటు చేసేలా సంబంధిత వ్యవసాయ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయన పలువురు రైతులతో స్వయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డీఎం అర్జున్‌రావు, డీఎస్‌వో అంకయ్య, ఏఎం టెక్నికల్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ నిర్మలానందబాబా, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, చైతన్య, రాజశేఖర్, ఉన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

ముత్తుకూరు, మార్చి 8, ప్రభాతవార్త అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని అదానీ పోర్టు సిఈవో జగదీష్ పాటిల్ అన్నారు. శనివారం కృష్ణపట్నం సైట్‌లోని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది మహిళలు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం,ముత్తుకూరు, గుమ్మలదిబ్బ, తమ్మినపట్నం,చలి వేంద్రం, నార్కెలపల్లి, రాంనగర్ మరియు ఆర్కోట్‌పాలెం గ్రామాల నుండి మహిళలు పాల్గొన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్, ఆయన భార్య చాందిని పటేల్‌తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏకెపిఎల్ సిఈఓ జగదీష్ పటేల్ తన ప్రసంగంలో, ఎకెపిఎల్ పరిధీయ గ్రామాల మహిళలు, ఎకెపిఎల్ అదానీ ఫౌండేషన్‌తో పనిచేస్తున్న మహిళల సాధికారతకు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్ కట్టుబడి ఉన్నాయి. అదానీ ఫౌండేషన్ జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా సాధికారత పొందిన తర్వాత సమాజంలో మార్పును సృష్టించేవారిగా తమను తాము అభివృద్ధి చేసుకున్నందుకు మా గ్రామీణ మహిళలు సంతోషంగా మరియు గర్వంగా భావిస్తున్నాము. నేడు, అదానీ ఫౌండేషన్ మద్దతుతో చాలా మంది మహిళలు సుగంధ ద్రవ్యాల ప్రాసెసింగ్ మరియు ప్యాకేజింగ్, వర్మీకంపోస్టింగ్ కార్యకలాపాలు, కిరాణా దుకాణం, కుండల దుకాణం మొదలైన చిన్న సంస్థలను ప్రారంభించడం ద్వారా ఆర్థికంగా స్వావలంబన పొందారని నేను చూస్తున్నాను మరియు ఇవి లింగ సమానత్వం వైపు వ్యూహాత్మక ప్రయత్నాలు అని అన్నారు. ఈ సందర్భంగా, కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ తరపున ఎకెపిఎల్ సిఈఓ జగదీష్ పటేల్, సిహెచ్. వెంకటేశ్వరలు షేక్ సఫీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కెఎఫ్‌పిసిఎల్‌కు ప్యాకేజ్డ్ సుగంధ ద్రవ్యాల సరఫరా కోసం పూజ్య శ్రీస్తా మహిళా గ్రూప్ అధ్యక్షురాలు కుమార్‌కు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కుమార్, కామాక్షమ్మ అనే మహిళా వ్యవస్థాపకులు మాట్లాడుతూ, అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ తమ సంస్థలను ప్రారంభించడానికి తమకు సహాయపడిందని, మంచి ఆదాయాన్ని సంపాదించడానికి వీలు కల్పించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నంలోని జడ్పిపి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలుపి. సరళ, పూజ్య శ్రీస్త మహిళా గ్రూప్ అధ్యక్షురాలు ఎ. కుమారి, కామాక్షమ్మ, వెంకట్రమణమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ముందుకు సాగాలి

కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఈ లోకంలో ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచిఅవకాశాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు.కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ సచివాయంలో శనివారం బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ మరో మహిళకు ఆసరా కల్పించేలా ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి ఇస్తున్న ఇటువంటి అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. మహిళలకు పొదుపు పథకం ద్వారా అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న రోజుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అనేక శిక్షణా శిబిరాలను అందజేయనున్నారని, వాటిని వారు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గంలో 600 మంది మహిళలకు ఈ కుట్టు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా శిబిరానికి ప్రతి మహిళ 80 శాతం హాజరుతో మూడు నెలల పాటు శిక్షణ తీసుకుంటే వారికి సర్టిఫికెట్‌తో పాటు కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో వారికి ఫ్యాషన్ టెక్నాలజీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్, తదితర అంశాలపై కూడా శిక్షణ అందించేలా ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. ఈ మహిళా దినోత్సవం రోజున మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అందజేసిన ఈ అవకాశానికి వారికి మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అంతకుముందు ఊరి పొలిమేర నుంచి ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.కుట్టు శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ ఓ. ఆనంద్‌తో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడకలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిర్మల, పెన్నా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్‌లు వేణుగోపాల్‌రెడ్డి, విజయలక్ష్మి, అమరావతి, ప్రమీలమ్మ, ఏపీఎం సుబ్బరాజు సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, వివిధ పార్టీ నాయకులు బాలరవి, ఎన్. వెంకట్, ఎం. సుధాకర్, దాసరి మురళి, జెట్టి మదన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, మార్చి8,ప్రభాతవార్త 8వ తేదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఈఎ) జిల్లా శాఖ సహకారంతో, మహిళా ఉద్యోగుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో మహిళావిభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. నగరంలోని ఏపిజిఈఎ వద్ద గల శ్రీ ఏనుగు సుందరరామిరెడ్డి కల్యాణమండపం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి శ్రీమతి డాక్టర్ వి.సుజాత, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీమతి డి.తులసి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ ఉమా మహేశ్వరిలు హాజరై మహిళా ఉద్యోగులకు స్ఫూర్తినిచ్చే ప్రసంగాలు చేశారు.